# మోసపూరిత మాటలు నమ్మవద్దు

తిర్యాణి : మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు

- కాంగ్రెస్‌కు ప్రజలు ఓటుతో బుద్ధిచెప్పాలి
- బీఆర్ఎస్ ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలి
- పార్టీ నాయకుల విస్తృత ప్రచారం..

తిర్యాణి, మే 3 : కాంగ్రెస్ నాయకుల కల్ల బొల్లి మాటలు నమ్మి మరోసారి మోసపోవద్దని ఎంపీపీ మర్సుకోల శ్రీదేవి, పీఏసీఎస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్ ప్రజలకు సూచించారు. తిర్యాణి మండలంలోని ఉల్లిపిట్ట, ఒంటిమామిడి, దంతన్‌పల్లి, పాత దంతన్ పల్లి, గోపర్‌గూడ, చందుగూడ, తోయగూడ గ్రామాల్లో శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలకు సంబంధించిన గోడప్రతులను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ఎన్నికలకు ముందు అనేక హామీలు ఇచ్చి, అమలులో మొండిచెయ్యి చూపారని ఆరోపించారు. దీన్ని దృష్టిలో పెట్టుకొని మరోసారి మోసపోవద్దని సూచించారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఆత్రం చంద్రశేఖర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చుంచు శ్రీనివాస్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ముత్యం రాజయ్య, సామనపల్లి బ్రహ్మం, ఆయా గ్రామాల్లోని మాజీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

**ఆసిఫాబాద్‌లో..**

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, మే 3 : ఆసిఫాబాద్ మండలం బెల్గం గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు జాబోరే రవీందర్, ప్యాక్స్ చైర్మన్ అలీ బిన్ అహ్మద్, డైరెక్టర్ ఆశన్న, మాజీ సర్పంచులు కిష్టయ్య, బలరామ్, భీమేశ్, పున్నందాస్, నాయకులు బుజ్జి, రాజు తదితరులు పాల్గొన్నారు.

**రెబ్బెనలో..**

రెబ్బెన, మే 3 : రెబ్బెన మండలంలోని పలు గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచాం చేశారు. ఆదిలాబాద్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.


ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్ : ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రెబ్బెన : సోనాపూర్ గ్రామంలో..

# ఆసిఫాబాద్ జిల్లాను తొలగిస్తే సహించం

జైనూర్, మే 3 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాను తొలగించాలని కాంగ్రెస్ నాయకులు చూస్తున్నారని, ఎట్టిపరిస్థితుల్లో సహించేదిలేదని గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కనక యాదవరావ్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన జైనూర్‌లో మాట్లాడారు. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ తన ప్రాణాలను ఫణంగా పెట్టి తెలంగాణను సాధించారని పేర్కొన్నారు. అనంతరం కొత్త జిల్లాలు, జీపీలు, 500 జనాభా ఉన్న గూడేలను పంచాయతీలుగా ఏర్పాటు చేసి, పరిపాలనా సౌలభ్యం కల్పించారని కొనియాడారు. కానీ, అబద్ధపు హామీలతో అధికారంలోకి వచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం, తన కుట్రతో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాను తొలగించాలని చూస్తున్నారని మండిపడ్డారు. ఈ విషయాన్ని జిల్లా ప్రజలు గుర్తించి, ప్రస్తుత ఎంపీ ఎలక్షన్లలో కాంగ్రెస్‌కు ఓటుతో బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. అందుకు ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కుమ్రం తిరుమల, వైస్ ఎంపీపీ చీర్లే లక్ష్మణ్, బీఆర్ఎస్ మహిళా విభాగం నాయకులు కుమ్రం సోంబాయి, బీఆర్ఎస్ నాయకులు ఆత్రం శంకర్, పెందోర్ మోహన్, పుసం మారు, మజార్, మాజీ ఉప సర్పంచ్ సావిత్రి పాల్గొన్నారు.

జైనూర్ : మాట్లాడుతున్న యాదవరావ్

**జిల్లాను తీసేస్తే సహించం : ఆదివాసీ మన్నెవార్ రాష్ట్ర అధ్యక్షుడు పోశయ్య**

బెజ్జూర్, మే 3 : ఆదివాసుల జిల్లా కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాను తీసేస్తే సహించేది లేదని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ, ఆదివాసీ కోలవార్ రాష్ట్ర అధ్యక్షుడు బుర్స పోశయ్య స్పష్టం చేశారు. బెజ్జూర్ మండలంలోని రెబ్బెన, బారెగూడ తదితర గ్రామాల్లో శుక్రవారం ఆయన పర్యటించారు. మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వం పాలనా సౌలభ్యం కోసం కొత్త జిల్లాల ఏర్పాటు చేసిందన్నారు. ఆదివాసుల జిల్లా ఆసిఫాబాద్‌కు పోరాట యోధుడు కుమ్రం భీం పేరుపెట్టి గౌరవించారని పేర్కొన్నారు. కానీ, కాంగ్రెస్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాలను కుదింపు చేసి, పాత జిల్లాలనే ఉంచుతామనడం సరికాదన్నారు. ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల ఆదివాసీ నాయకులు పెద్దల శంకర్, తుమ్మిడె అశోక్, తలండి భిక్షపతి, డబ్బ ప్రకాశ్ పాల్గొన్నారు.

చెన్నూర్ : ఎన్నికల ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కాసిపేట : కొండాపూర్‌లో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రమణారెడ్డి, నాయకులు

# అభివృద్ధిని వివరిస్తూ.. ఓట్లు అభ్యర్థిస్తూ

- జోరుగా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు
- పెద్దపల్లి ఎంపీగా కొప్పుల ఈశ్వర్‌ను గెలిపించాలి
- ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నశ్రేణులు

చెన్నూర్, మే 3 : మంచిర్యాల జిల్లాలో బీఆర్ఎస్ ప్రచారం జోరుగా సాగుతున్నది. ఈ సందర్భంగా పెద్దపల్లి ఎంపీగా పార్టీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, ప్రస్తుత కాంగ్రెస్ ఎలక్షన్ల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని వివరిస్తూ, ప్రజలను ఓటుల అభ్యర్థిస్తున్నారు. చెన్నూర్ పట్టణంలోని 2, 9, 10, 18వ వార్డుల్లో శుక్రవారం ఇంటింటా బీఆర్ఎస్ నాయకులు ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసి పథకాలు, అభివృద్ధిని వివరిస్తూ ఓట్లను అభ్యరిథంచారు. పెద్దపల్లి ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపాల్ వైస్ చైర్మన్ నవాజుద్దీన్, కౌన్సిలర్లు రేవెల్లి మహేశ్, సుధాకర్, బీఆర్ఎస్ నాయకులు రాంలాల్ గిల్డా, లక్ష్మణ్, కొండపర్తి వెంకటరాజం, భారతి పాల్గొన్నారు.


మందమర్రి : విద్యానగర్‌లో బీఆర్ఎస్ నాయకుల ఇంటింటా ప్రచారం

**కొండాపూర్ యాపలో..**

కాసిపేట, మే 3 : కాసిపేట మండలంలోని కొండాపూర్ యాపలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు బొలుల రమణారెడ్డి నాయకులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో చేసిన అభివృద్ధిని.., కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలుచేయని తీరును ప్రజలకు వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు. పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్‌కు క్యాడర్, లీడర్లు లేక బీఆర్ఎస్ నాయకులనే చేర్చుకొని పబ్బం గడుపుకుంటూ బీఆర్ఎస్‌పై విమర్శలు చేయడం సిగ్గు చేటని విమర్శించారు. ప్రస్తుత పరిస్థితులు, ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మోసం చేసిన తీరును చూసి కాంగ్రెస్‌ను ఎందుకు గెలిపించామా.. అని ప్రజలు బాధపడుతున్నారన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలు బీఆర్ఎస్‌కు బ్రహ్మరథం పడుతున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కొండాపూర్ గ్రామ అధ్యక్షుడు కంది ధర్మయ్య, బీఆర్ఎస్ నాయకులు ఏనుగు సుధాకర్ రెడ్డి, పోడేటి రాజాగౌడ్, సుమన్ గౌడ్, రమేశ్, సక్రియా నాయక్, మంగ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

**మందమర్రిలో..**

మందమర్రి, మే 5: మందమర్రి మున్సిపాలిటీ పరిధిలో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం చేశారు. పార్టీ నాయకులు, మహిళా నాయకులు, యూత్, సోషల్ మీడియా వారియర్స్ అన్ని వార్డుల్లో ప్రచార కరపత్రాలను అందజేస్తూ బీఆర్ఎస్ పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజారితో గెలిపించాలని కోరారు. ప్రచార ర్యాలీల్లో నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. శాంతినగర్, విద్యానగర్, పాత బస్టాండ్, యాపల్, అంగడిబజార్, పాలచెట్టు ఏరియా, ఒకటోజోన్, గాంధీనగర్, ప్రశాంత్ నగర్, ప్రాణహిత కాలనీలోల ప్రచారం కొసాగింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు జే రవీందర్, బత్తుల శ్రీనివాస్, మేడిపల్లి సంపత్, బడికెల సంపత్ కుమార్, ఓ రాజశేఖర్, కొంగల తిరుపతి రెడ్డి, బండారు సూరిబాబు, ఎండీ అబ్బాస్, బోరిగం వెంకటేశ్, మద్ది శంకర్, మేడిపల్లి మల్లేశ్, బర్ల సదానందం, సీపెల్లి రాజలింగు, అఖిలేశ్ పాండే, సీపెల్లి సాగర్, మహిళా నాయకులు పాల్గొన్నారు.

# మందమర్రిలో జోరుగా..

మందమర్రి, మే 3 : మందమర్రి మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డులు, కాలనీల్లో బీఆర్ఎస్ ప్రచారం జోరుగా సాగుతున్నది. పార్టీ అన్ని అనుబంధ సంఘాల నాయకులు, మహిళలు, యువకులు గ్రూపులుగా విడిపోయి ఇంటింటా ప్రచారం చేస్తున్నారు. పెద్దపల్లి ఎంపీగా బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతున్నారు. ఇటీవల చెన్నూర్ మాజీ ఎమ్మెల్యే, మాజీ విప్, బీఆర్ఎస్ మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ ప్రత్యేకంగా నాయకులు, కార్యకర్తలతో సమావేశాలు నిర్వహించి, ఎన్నికల ప్రాధాన్యతను వివరించడంతో పాటు ప్రచారం విషయంలో దిశానిర్దేశం చేశారు. పట్టణంలోని నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో విద్వేశాలకు పోకుండా కలసి మెలసి ప్రచారం చేయాలని, భవిష్యత్తు బీఆర్ఎస్‌దేనని ఆయన తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ చేసిన మోసపూరిత వాగ్దానాలకు ఆకర్షితులై ప్రజలు వారికి పట్టం కట్టారని, వారి నిజస్వరూపం తెలిసి ఇప్పుడు మనోవేదనకు గురవుతున్నారని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా బీఆర్ఎస్ అనుకూల పవనాలు వీస్తున్నాయని స్థానిక నాయకులు, కార్యకర్తలు కష్టపడి ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ వైఫల్యాలను వివరించాలని సూచించారు. దీంతో గత నాలుగు రోజులుగా పట్టణంలోని పార్టీ నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రచార కరపత్రాలను అందజేస్తూ, కాంగ్రెస్ విధానాలను వివరిస్తున్నారు. ప్రజలు సానుకూలంగా స్పందిస్తుండడంతో శ్రేణుల్లో ఉత్సాహం పెరిగింది. శనివారం బస్సు యాత్రలో భాగంగా మంచిర్యాలలో రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ రోడ్ షో ఉండడంతో పార్టీ శ్రేణులు సిద్ధమవుతున్నారు. ప్రజలను భారీ సంఖ్యలో తరలించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

నాయకులకు సూచనలు చేస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు బాల్క సుమన్ (ఫైల్)

## తలసేమియాపై అవగాహన

మాట్లాడుతున్న సూపరింటెండెంట్ హరీశ్ చంద్రారెడ్డి

మంచిర్యాల ఏసీసీ మే 3 : ప్రపంచ తలసేమియా దినోత్సవాన్ని పురస్కరించుకొని మంచిర్యాల జిల్లా ప్రభుత్వ దవాఖానలో శుక్రవారం ప్రభుత్వ నర్సింగ్ కళాశాల విద్యార్థినులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రభుత్వ జనరల్ దవాఖాన సూపరింటెండెంట్ హరీశ్ చంద్రారెడ్డి మాట్లాడుతూ.. తలసేమియా, సికిల్‌సెల్ నివారణకు ప్రతిఒక్కరూ పెళ్లికి ముందే నిర్ధారణ పరీక్షలు చేయించుకోవాలన్నారు. తద్వారా తగు రక్షణ చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ కంకణాల భాస్కర్, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ఫాతిమా జూలియట్, వైస్ ప్రిన్సిపాల్ సుజాత, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందూరి మహేందర్, కోశాధికారి కే సత్యపాల్ రెడ్డి, మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు, తలసేమియా సెంటర్ ఇన్‌చార్జి చుంచు శంకరయ్య పాల్గొన్నారు.

## ఓటు హక్కు వినియోగించుకోవాలి

హాజీపూర్, మే 3 : పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ పరిధి మంచిర్యాల సెగ్మెంట్‌లోని అంగవైకల్యం, 85 ఏండ్లు పైబడిన వారు సమర్పించిన ఫారం-12 డీ దరఖాస్తుల(134)ను ఆమోదించినట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి, మంచిర్యాల ఆర్డీవో రాములు తెలిపారు. మొదటి విడుత హోం ఓటింగ్ ఈ నెల 5, 6వ తేదీల్లో, రెండో విడుత 8న నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వారంతా తమ గుర్తింపు కార్డు చూపించి, ఇంటికి వచ్చిన అధికారుల సమక్షంలో ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు.

## కుట్టు శిక్షణ కేంద్రం సందర్శన

కన్నెపల్లి, మే 3 : కన్నెపల్లి మండల కేంద్రంలో వయోజన విద్యాశాఖ సఖి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నడుస్తున్న అక్షరాస్యతా కుట్టు శిక్షణ కేంద్రాన్ని శుక్రవారం డీఆర్డీవో కిషన్ సందర్శించారు. ఆయన వెంట జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తం, డీఆర్పీలు సుందిళ్ల రమేశ్, అశోక్‌రావు, శిక్షణ కేంద్రం నిర్వహకురాలు శారద, శిక్షకురాలు లిఖిత, మహిళలు పాల్గొన్నారు.

## అక్రమంగా మట్టి తవ్వకాలు

జైపూర్, మే 3 : జైపూర్ మండలం ఇందారం గ్రామ శివారులోని వ్యవసాయ భూముల్లో అక్రమంగా మట్టి తవ్వకాలు జరుగుతున్నాయి. రాజీవ్ రహదారిని ఆనుకుని ఉన్న పెట్రోల్ పంపు వెనుక భాగంలోని వ్యవసాయ భూముల్లోని మట్టిని మంచిర్యాల తదతర ప్రదేశాలకు తరలిస్తున్నారు. ఈ వ్యవహారంపై మైనింగ్ ఏడీని వివరణ కోరగా, ఇందారం శివారులో ఒక్క క్వారీకి మాత్రమే అనుమతి ఉందని తెలిపారు. అనుమతులు లేకుండా మట్టి తరలిస్తే చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## అదనపు బ్యాలెట్ యూనిట్ల ర్యాండమైజేషన్ పూర్తి

నస్పూర్, మే 3 : లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో మంచిర్యాల, బెల్లంపల్లి, చెన్నూర్ అసెంబ్లీలో పోలింగ్ కోసం అదనపు బ్యాలెట్ యూనిట్ల ర్యాండమైజేషన్ పూర్తయ్యిందని మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ బదావత్ సంతోష్ అన్నారు. కలెక్టరేట్‌లో శుక్రవారం అదనపు కలెక్టర్ మోతీలాల్, డీసీపీ అశోక్‌కుమార్‌తో కలిసి మంచిర్యాల, చెన్నూర్ రిటర్నింగ్ అధికారులు రాములు, చంద్రకళ, గుర్తింపు రాజకీయ ప్రతినిధుల సమక్షంలో ఈవీఎం ర్యాండమైజేషన్ నిర్వహించారు. ఈ ఎన్నికల్లో 42 మంది అభ్యర్థులు పోటీలో ఉండడంతో అదనపు బ్యాలెట్ యూనిట్ల అవసరం పడిందన్నారు. ఈసీఐఎల్ కంపెనీ నుంచి జిల్లాకు చేరుకున్న 1800 అదనపు బ్యాలెట్ యూనిట్లతో పాటు, పాత వాటిలోని 76 ఈవీఎంలను కలుపుకుని ర్యాండమైజేషన్ చేసినట్లు చెప్పారు. చెన్నూర్ నియోజకవర్గానికి 575, బెల్లంపల్లికి 575, మంచిర్యాలకు 726 కేటాయించినట్లు వివరించారు. అలాగేహోం ఓటింగ్ దరఖాస్తులను పరిశీలించి, 106 మంది వయోవృద్ధులు, 216 మంది దివ్యాంగులకు అవకాశం కల్పించినట్లు చెప్పారు. సమావేశంలో ఎన్నికల తహసీల్దార్ శ్రీనివాస్, అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ బదావత్ సంతోష్

**వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలి**

విద్యార్థులు వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కలెక్టరేట్‌లో డీఈవో యాదయ్య, విద్యాశాఖ సమన్వయకర్త సత్యనారాయణమూర్తితో కలిసి రూమ్ టూ రీడ్ సంస్థ అందిస్తున్న డయల్ అండ్ లిజన్ఏ స్టోరీ పోస్టర్లను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీడ్ మధు, సబ్బులు పాల్గొన్నారు.

**విద్యార్థులకు అభినందనలు..**

10 జీపీఏ సాధించిన తెలంగాణ మోడల్ స్కూల్ విద్యార్థులను కలెక్టరేట్‌లో కలెక్టర్ అభినందించారు. విద్యార్థులు హనిస్వి, రిశిత్ యాదవ్ 10 జీపీఏ సాధించడం ఆనందంగా ఉందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రజనీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వయోవృద్ధుల హోం ఓటింగ్

పెంచికల్ పేట్, మే 3 : పెంచికల్‌పేట్ మండలంలోని పలు గ్రామాల్లో ఏడుగురు వయోవృద్ధులు తమ ఓటు హక్కును హోం ఓటింగ్ ద్వారా సద్వినియోగం చేసుకున్నారని ఆర్ఐ సురేశ్ తెలిపారు. కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆదేశాల మేరకు శుక్రవారం ఇంటింటా తిరిగి వీడి యో, పోలీస్ పకడ్బందీతో ఓట్లు నమోదు చేసుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

పెంచికలపేట్ : దరోగపల్లిలో ఓట్ల కోసం వచ్చిన అధికారులు

**బెజ్జూర్‌లో నలుగురు..**

బెజ్జూర్, మే 3 : మండలంలో నలుగురు వృద్ధులు హోం ఓటింగ్‌ను వినియోగించుకున్నారు. ఎన్నికల కమిషన్ వారికి ఈ అవకాశం కల్పించింది. ఈ కర్యాక్రమంలో ఏఎస్‌వో రోషత్, ఎన్నికల అధికారులు ఉన్నారు.

## టీఎస్ ఎన్‌పీడీసీఎల్ ఎస్ఈ బాధ్యతల స్వీకరణ

నస్పూర్, మే 3 : టీఎస్ ఎన్‌పీడీసీఎల్ మంచిర్యాల ఎస్ఈగా శ్రావణ్‌కుమార్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం కలెక్టరేట్‌లో కలెక్టర్ బదావత్ సంతోష్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందించారు. శ్రావణ్‌కుమార్ వరంగల్ నుంచి బదలీపై ఇక్కడికి వచ్చారు.

## కొలతలకు తగ్గట్లు పనులు చేయాలి

కెరమెరి, మే 3 : కెరమెరి మండలం మోడి గ్రామంలో శుక్రవారం ఎంపీడీవో కృష్ణారావు పర్యటించారు. ఉపాధి హామీ పనులను పరిశీలించారు. కూలీలకు తగిన సౌకర్యాలు కల్పించాలని టీఏ, ఎఫ్ఏలకు సూచించారు. ఆయన వెంట కార్యదర్శి ధర్మయ్య, ఈజీఎస్ సిబ్బంది ఉన్నారు.

## కాలం చెల్లిన ఎస్‌డీఎల్ యంత్రాలను నడుపవద్దు

శ్రీరాంపూర్, మే 3 : శ్రీరాంపూర్ గనుల్లో కాలం చెల్లిన ఎస్‌డీఎల్ యంత్రాలను నడుపవద్దని ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కే వీరభద్రయ్య డిమాండ్ చేశారు. శ్రీరాంపూర్ ఆర్కే న్యూటెక్ గనిపై శుక్రవారం డిప్యూటీ ప్రధాన కార్యదర్శి ముస్కె సమ్మయ్య, బ్రాంచ్ కార్యదర్శి ఎస్‌కే బాజీసైదాతో కలిసి కార్మికులను కలిసి, సమస్యలు తెలుసుకున్నారు. బ్రాంచ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఏ సంపత్, పిట్ కార్యదర్శి ఆకుల లక్ష్మణ్, రీజియన్ కార్యదర్శి అఫ్రోజ్‌ఖాన్, నాయకులు చంద్రమౌళి, వెంకటేశం, అక్రమ్ పాషా, సకినాల నర్సయ్య, సంపత్‌రావు, తిరుపతిరెడ్డి, శ్రీకాంత్, షాకీర్ పాల్గొన్నారు.

## ఆదర్శ పాఠశాల హాస్టల్‌ను వినియోగంలోకి తీసుకొస్తాం

దండేపల్లి, మే 3 : దండేపల్లి మండలంలోని లింగాపూర్ ఆదర్శ పాఠశాల(మోడల్ స్కూల్)హాస్టల్ భవనాన్ని శుక్రవారం సంబంధిత అధికారులతో మంచిర్యాల డీఈవో యాదయ్య సందర్శించారు. హాస్టల్‌ను మరమ్మతులు చేసి వినియోగంలోకి తీసుకొస్తామన్నారు. మరమ్మతులకు సంబంధించిన అంశాలను అధికారులతో చర్చించారు. ఆయన వెంట సెక్టోరియల్ అధికారి చౌదరి, డీఈ శ్రీనివాస్, ఎంఈవో రవీందర్, సీఆర్పీ రాజ్ మహ్మద్ ఉన్నారు.

## ఘనంగా వీడ్కోలు

కళాశాలలో డ్యాన్స్ చేస్తున్న విద్యార్థినులు

రెబ్బెన, మే 3 : రెబ్బెన ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఫైనలియర్ విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు ఉన్నత కోర్సులు చదివి జీవితంలో ఉన్నతమైన స్థానంలో ఉండాలని ప్రిన్సిపాల్ జాకీర్ ఉస్మానీ ఆకాంక్షించారు. అధ్యాపకులు గణేశ్, రమేశ్, మానస, మౌనిక పాల్గొన్నారు.

## పశువైద్య కేంద్రాల తనిఖీ

హాజీపూర్, మే 3 : హాజీపూర్ మండలం ముల్కల్లలోని సహాయ, రాపల్లిలోని సహాయ పశు వైద్య కేంద్రాలను శుక్రవారం జిల్లా పశు వైద్యాధికారి రమేశ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. వేసవి దృష్ట్యా పశువులను వడదెబ్బ నుంచి రక్షించుకోవాలని సూచించారు. ఆయన వెంట హాజీపూర్ పశు వైద్యాధికారి శాంతి రేఖ ఉన్నారు.

## పరీక్షల భయంతో విద్యార్థిని ఆత్మహత్య

తిమ్మాపూర్, మే 3: పరీక్షల భయంతో విద్యార్థిని హాస్టల్ బిల్డింగ్ పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ వద్ద చోటు చేసుకుంది. పోలీసులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. బెల్లంపల్లికి చెందిన మాస శివప్రియ(20) రామకృష్ణకాలనీలోని వాగేశ్వరి ఫార్మసీ కళాశాలలో డీ ఫార్మసీ సెకండియర్ చదువుతున్నది. పరీక్షలు వస్తున్నాయంటే తల్లిదండ్రుల వద్ద నిత్యం ఆందోళన చెందేది. గురువారం ఓ పరీక్ష రాసిన ఆమె, శుక్రవారం మరో పరీక్ష ఉండగా, తెల్లవారుజామున హాస్టల్ రెండో అంతస్తు నుంచి దూకింది. స్థానికులు అప్రమత్తమై పోలీసులకు సమాచారం అందించి దవాఖానకు తరలించారు. తీవ్ర గాయాలైన ఆమె కరీంనగర్‌లోని దవాఖానలో చికిత్స పొందుతూ రాత్రి మృతి చెందింది. తల్లి లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ చేరాలు తెలిపారు.

## పనులు పూర్తిచేయాలి

తాండూర్, మే 3 : మండలంలోని ఎంపీయూపీఎస్ బోయపల్లి, చౌటపల్లి, రేపల్లెవాడ, ఎంపీపీఎస్ రేచిని రోడ్డు, కిష్టంపేట్, కొత్తపల్లి పాఠశాలలను శుక్రవారం మంచిర్యాల జిల్లా సెక్టోరల్ అధికారులు శ్రీమతి యశోదర, సత్యనారాయణమూర్తి ఆకస్మికంగా తనిఖీ చేశారు. అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను త్వరగా పూర్తిచేయాలని పాఠశాలల చైర్మన్లు, ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు. ఆయన వెంట చైర్మన్లు, హెచ్ఎంలు, సీపీవో ప్రశాంత్ ఉన్నారు.

## పోలీసుల కవాతు

దండేపల్లిలో కవాతు నిర్వహిస్తున్న పోలీసులు

బెల్లంపల్లి రూరల్, మే 3 : బెల్లంపల్లి రూరల్, బెల్లంపల్లి వన్‌టౌన్ సీఐలు అప్జలొద్దీన్, దేవయ్య, తాళ్లగురిజాల, బెల్లంపల్లి టూటౌన్, బెల్లంపల్లి వన్‌టౌన్ ఎస్ఐలు జీ నరేశ్, డీ రమేశ్, రమేశ్ ఆధ్వర్యంలో తిలక్ క్రీడా మైదానం నుంచి పాతబస్టాండ్, రామా టాకీస్ మీదుగా నంబర్-2 గ్రౌండ్ వరకు బీఎస్ఎఫ్ బలగాలు శుక్రవారం కవాతు నిర్వహించాయి. అనంతరం ఏసీపీ ఏ రవికుమార్ మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు.

**దండేపల్లిలో..**

దండేపల్లి, మే 2 : లక్షెట్టిపేట సీఐ నరేందర్ ఆధ్వర్యంలో దండేపల్లి మండల కేంద్రంలో శుక్రవారం సాయంత్రం సీఆర్పీఎఫ్ బలగాలతో పాటు స్థానిక పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ భూమేశ్, పోలీసు సిబ్బంది ఉన్నారు.